
# అడ్డఅడ్డ మేగాలూ... సొట్ట సొట్ట సినుకులూ మడికట్టు వోన... బూమికి ఆకాశానికి దార...



ఒక కూరిల వొక బ్రాహ్మడున్నాడట. ఆడికి ఏటీలేదు!

మొగుడూ పెళ్ళాలకి ఒక్కసిటం పడదాట.

అయితే, ఆడట సాయంత్రం కడుపునొచ్చి పొలాలకేసి ఎళ్ళినాడట. ఎల్తే.. ఆ చెట్టు మీదట పిట్టలున్నాయట.

ఆ పిట్టలు అనుకుంటన్నాయట.

'పిల్లలూ తల్లులూ... మనమూ నాల్రోజులుపోతే... మరొచ్చి తుపాను వున్నాది.. గాలీవాన పెడతంది! మరి మనము నాలుగు రోజులకి తగ్గట్టు ఏదో ఒకటి తెచ్చుకొని తిండికి ఆదరపు పెట్టుకోవల్ల.. వుంచుకోవల్ల..'

అయితే, ఆ పిల్లలు అన్నాయట.

'ఎప్పుడమ్మా గాలీవాన?'

ఆ తల్లి అన్నాదట ఇలగ...

**'ఆదోరము అడ్డడ్డగ మేగాలు నడుస్తాయి!**

**సోమోరము సొట్ట సొట్టగ సినుకులు పడతాయి!**


**మంగళోరము మడికట్టు వోన పడతాది!**

బుదోరము బూమికీ ఆకాసానాకి
ఏకదార కురుస్తాది!"
అనీసట చెప్పుకున్నాయి. చెప్పుకుంటే-
ఈ దేశంలోన ఈ రాజట... వానల్లేక బూములు బద్దలయిపోయి జోతిష్యుల్నీ.. పండితుల్నీ... కవుల్నీ.. అందర్నీ తెచ్చి... ఎప్పుడు వర్షము పడతాది? ఎప్పుడు పంటలు పండుతాయి... సుబిస్టుగా... వానల తొలకరి ఎప్పుడ్నుంచి వస్తాది? - రాజు పాపము అందర్నీ అడిగి అలజడిగున్నాడట.
ఎవులెవులో చెప్పుతన్నారుగాని... ఎవులు చెప్పిన ప్రకారము ఏదీ జరగడం లేదట?!
అయితే, ఈ బ్రాహ్మడు ఇని, ఇంటికొచ్చి అన్నాడట.
'ఒలే... ఒలే... నాల్రోజులకి తగ్గట్టు... కర్రలూ కంపలూ కూడేసుకో... మరి బియ్యం గింజలూ గట్రా చేసుకోని వుంచుకో... వానలు పడతాయి' అని అన్నాడట. పెళ్ళంతోటి.
'...వూరుకో అయ్యా... బూములు ఎండిపోయి... పగిలిపోయి నీలే లేక సస్తన్నారు జనము. రాజు... ఇన్ని యజ్ఞాలు యాగాలు చేసి ... పండితులూ కవులూ జోతిష్కులే సెప్పితేనే పడలేదంటే...'
''లేదు... లేదు... నీవు ఆలకించు. నాకు తెలుసును' అని చెప్పినాడు.
'ఎప్పుడు పడతాది?'
ఆదోరంనుండని ఇలక్కిలగ చెప్పినాడు బ్రాహ్మడు.
అయితే, రాజేటి చెప్పాడు? ఎవులు చెప్పింది కచ్చితమయితే నీను ఆలుకోరింది ఇస్తాను.. ఏటి? బండి కోరనీ బక్క కోరనీ... బూమికోరనీ డబ్బుకోరనీ.. బంగారం కోరనీ... నారాజ్యంల సగం రాజ్యమిచ్చీమన్నా ఇచ్చేస్తాను... ఎందుకూ? ప్రజలకోసం ... ప్రజల బాగుకోసం... అందుకని దండోరా ఏయించాడట.
ఈ పెళ్ళమెప్పుడు ఆలకించిందో పరిగెట్టింది. పరిగెట్టి రాజుగారి దగ్గిరి కెళ్ళింది.
'రాజుగారూ... రాజుగారూ... మా ఆయన జోతిష్యం చెపుతాడు. వాన కుర్వడమెప్పుడో చెప్పుతారు' పిలిపించండి అన్నాదట.

'పెద్ద పెద్ద జోతిష్యులు చెప్పిందే జరక్కపోతే.. మీ ఆయన..?'
'లేదు... లేదు... మా ఆయన చెప్పుతాడు'
అయితే, రాజుగారు భటుల్ని పంపించారు.
'పంతులుగారూ రాయండి... రాజుగారు రమ్మంతన్నారు'
'ఎందుకు? నీ నేటి చేసాను... తప్పు?'
'లేదూ నువ్వు జోతిష్యం చెప్పుతావట. నీకు తీసుకు రమ్మన్నారు' భటులు చెప్పినారు.
'అయ్యా నాకే జోతిష్యం తెలీదు.. నీను జోతిష్యం చెప్పుతానని మీకెవులు చెప్పారు?' అని అడిగినాడు బ్రాహ్మడు.
'మీ యావిడ సెప్పింది' భటులు చెప్పినారు.
'మా యావిడ చెప్పిందా? సర్రా... నాయినా' అన్నాడట. ఇకనేటి, రాజు దగ్గిరికి తీసికెళ్ళినారట. తీసికెళ్తే చెప్పినాడట.


**'ఆదోరము అడ్డడ్డగ మేగాలు నడుస్తాయి!**
**సోమోరము సొట్టసొట్టగ సినుకులు పడతాయి!**
**మంగళోరము మడికట్టు వోన పడతాది!**
**బుదోరము బూమికీ ఆకాశానికీ ఏకదార కురుస్తాది!"** అనీసి చెప్పేడట.

'కురకపోతే?' అడిగాడట రాజు.
'కురకపోతే నా శిరసు తీసి మీ కోట గుమ్మాన కట్టుకోయండి. కురిస్తే నాకు ఇవ్వవాలసింది ఇవ్వండి' అన్నాడట బ్రాహ్మడు.
సరేననీసినాడట రాజు.
ఈ బ్రాహ్మడు 'చెప్పేనాను గాని... పక్షులు అనుకున్నవి



ఆలించి చెప్పేనాను గాని వాన పడతాదో-పడదో...' అనుకున్నాడట.
అలగే ఆదివారము కలబిల కలబిల కలబిల మేగాలయిపోనాయట.
వురుములూ మెరుపులూ అయినాయి. వానపడలే.
అలగే సోమోరము సొట్టసొట్ట సినుకులు పడ్డాయి. దోమకాటుల్లాగ.. ఆవిరిసించేసి నట్టు...
మంగళోరము ముంజూరంట వోన దార కట్టింది... మడి కట్టువాన పడింది.
బుదోరము బూమికీ ఆకాశానికీ ఏక దార కురిసిందట.
కురిస్తే-
ఏటయ్యిందీ?
ఏటవుతాది? పండితుడయిపోనాడు.
పంతులు పండితుడై పోనాడు... పండితుడైపోనాడు... ఇంత పండితత్వముండి నువ్వెందుకు బయట పెట్టలేదు. ఎందుకెవలకి ఏటిసెప్పలేదు?' అని ఆడికి వూరంతా ఏయ్యే ఎత్తుకోని తిప్పేసి తిరిగేసి వూరేగింపులూ సన్మానాలు చేసినారట!
ఇకన, రాజన్నాడట.
'నీకేటి కావాలో కోరుకో... ఏటి? ఏటి మడులు కావాలా? మాన్యాలు కావాలా? బూములూ పుట్టలూ కాపోతే రాజ్యం కావాలా? లేపోతే దనం కావాల? ఎండి కావాలా బంగారం కావాలా? నీకేటి కావాలో కోరుకో'
అలగడిగీ సరికి 'ఇంటికెల్లి కనుకోనివస్తాను' అన్నాడట ఈ బ్రాహ్మడు.
ఆ ముందురోజు పెళ్ళానికి తన్నీసున్నాడు కదా... వాన పడక పోతే నీకేటిపోయింది...
నా శిరసుతీసి రాజు కోటగొమ్ముగ కట్టేస్తాడని..
ఆ కోపమ్మీద అది 'నీ వల్లకాడు దిబ్బకోరుకో' అన్నాదట.
ఈ బ్రాహ్మడు రాజుకాడకెళ్ళి 'మాయావిడ... వల్లకాడు దిబ్బకోరుకోమన్నాది. నాకు వల్లకాడు దిబ్బకావాల'న్నాడట.
ఆ రోజూ సభలోని జనమూ అందరూ
'ఇదేమి పండితుడు? ఈడికేటి పిచ్చిపట్టీసున్నాది? పిచ్చికాపోతే మడులు కోరుకోడా?

మాణ్నేలు కోరుకోడా? వల్లకాడు
దిబ్బెందుకు? నువ్వెంత తీసుకుంటావో
తీసుకో' అన్నాడట రాజు.
'లేదు... లేదు... నాకు వల్లకాడే కావాల'ని
పెడతన్నాడట.
'దిబ్బ... ఎంత తీసుకుంటావో తీసుకో'
అన్నాడట రాజు.
ఆ పెళ్ళానికొచ్చి
'వల్లకాడు దిబ్బ
కోరుకోమన్నావు,
కోరుకున్నాను' అని
చెప్పినాడట,
ఇంటికొచ్చి.
'ఓరి నీ బుర్ర
కొట్ట... ఏదో
కోపానంటే అదే
కోరుకుంతావా?
నీకేటి
పట్టుకున్నాది?'
అని అన్నాదట
ఆ పెళ్ళం.
'మరి నువ్వు సెప్పినావు, నీను సేసినాను'
అన్నాడట.
సరే, ఆ వల్లకాడంతా దున్నించినాడట.



దున్నించి నువ్వులేసినాడట.
ఒక పక్క నువ్వు లేసినాడు. మరక పక్క
నల్లవులవలు ఏసినాడట. ఏస్తే-
ఆ నువ్వులు గరిసెలు గరిసెలు
పండేనాయట!
నల్లులవలో?
'మా పెద్దలళ్ళా
సచ్చిపోయిన్నారు,
అ నల్ల ఉలవలు
పండించినారు. నల్ల
ఉలవలు కావాలని
పెట్టేడట. అప్పుడు
కదా రాజు...
పనోళ్ళ చేత
దున్నించి, నల్ల
వులవలు ఏసినాడు.
నువ్వులేస్తే గరిసెల
కొద్దీ పండినాయి.
నల్లవులవలు
గరిసెల కొద్దీ పండినాయి.
పంట పండీసరికి.. ఆటికి బోల్డు దరలొచ్చి
ధనవంతుడయి పోనాడట. ధనవంతుడయి
పోయి హాయిగ బతుకుతన్నాడు. ఆల
కష్టాలు ఒడ్డెక్కినాయి.